## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు

మహబూబ్‌నగర్,నవంబర్18: తెలంగాణ ఉద్యమకారుల సంఘం, స్వర్ణస కార సంఘం, ఆటో యూనియన్ సంఘం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది.శనివారం ఆ సంఘం నాయకులు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రిని కలిసి తాము మంత్రి ఏకగ్రీవంగా మద్దతుని ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలచందర్, యాదవసంఘం అధ్యక్షుడు సత్యంయాదవ్, తెలంగాణ లేబర్ సంఘం జిల్లా అధ్యక్షుడు శివన్న, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు చంద్రశేఖరచారి, మాలల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య,ఆటోయూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్,కార్యదర్శి రాజు, నరేష్ , శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాలు నివృత్తి చేసుకోవాలి

- ఎన్నికల పరిశీలకుడు బీపీ చౌహాన్



ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ నిర్వహిస్తున్న బీపీ చౌహాన్

నారాయణపేట, నవంబర్ 18: రాజకీయ పార్టీల వారు ఈవీఎం, వీవీ ప్యాట్లపై ఉన్న అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకుడు బీపీ చౌహాన్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లకు ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల ఈవీఎం, వీవీ ప్యాట్ల రెండవ ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. ఈవీఎంల జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇవ్వాలన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్లుకు స్ట్రాంగ్ రూం, సీసీ టీవీల నిఘాలో 24గంటల పాటు పర్యవేక్షణ ఉంటుందన్నారు. మాక్ పోల్ నిర్వహించే రోజు ఏజెంట్లు తప్పక హాజరు కావాలన్నారు. పేట నియోజకవర్గంలో 270 పోలింగ్ స్టేషన్లకు 378 వీవీ ప్యాట్లు, 337 బ్యాలెట్ యూనిట్లు, 337 కంట్రోల్ యూనిట్లు ఉన్నాయని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్, పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ స్లిప్పుల పంపిణీ

కోయిలకొండ, నవంబర్ 18: మండలంలోని ప్రతి గ్రామంలో ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో జయరాం తెలిపారు. శనివారం మండలంలోని అంకిళ్ల, చందాపూర్, అయ్యవారిపల్లి , కోయిలకొండ తదితర గ్రామాల్లో ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఓటరుకు వివరాల స్లిప్ అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేశ్, చంద్రకాంత్ పంచాయతీ సిబ్బంది రాజు,బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వధర్మ సమ్మేళనం

నారాయణపేటరూరల్, నవంబర్18:పేట మండలంలోని కొల్లంపల్లి గ్రామంలోని హజ్రత్ సయ్యద్‌షా అహ్మద్ ఖతాల్ ఉస్సేని 549వ ఉర్సు సందర్భంగా ఆదివారం సర్వధర్మ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహణ అధ్యక్షుడు సయ్యద్ జలాల్ ఉస్సేని అష్రఫి శనివారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అన్ని మతాల పెద్దలు, గురువులు, పండితులు, సామాజిక, రాజకీయ పెద్దలు హాజరవుతారన్నారు. 20న గంధోత్సవం, 21న ఫాతీయాజియారత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం

నారాయణపేట టౌన్, నవంబర్ 18: పట్టణంలోని శాంతినగర్‌లో నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా రుత్వికులు నాభిశిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం బ్రహ్మముహూర్తంలో యంత్రపాణి ప్రతిష్ఠాపన, బలిదానం, మహాకుంబాభిషేకం, అలంకరణ, పూర్ణాహుతి, మహామంగళహారతి, వేద మంత్రపుష్పం, వేద ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొని రుత్వికుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో 2,3 వార్డుల కౌన్సిలర్లు అనిత, సత్యరఘుపాల్, బీఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్, సుభాశ్, శివరాంరెడ్డితో పాటు శాంతినగర్, బ్రాహ్మణవాడీ, శ్రీనగర్ కాలనీలకు చెందిన మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి వలసలు

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు



బీఆర్ఎస్‌లో చేరిన పెద్దచింతకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

నారాయణపేట, నవంబర్ 18: బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లోకి వలసలొస్తున్నారని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, దామరగిద్ద మండలం అన్నసాగర్ కు చెందిన 30 మంది బీజేపీ కార్యకర్తలు, మాజీ సర్పంచ్ రాములు, అతని అనుచరులు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. 9 ఏండ్లుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని, అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరడం శుభపరిణామన్నారు. నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవాలంటే మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలి

- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నారాయణపేట పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మరికల్, నవంబర్ 18: అన్నివర్గాల సంక్షేమానికి పాటు పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, పేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి అండగా నిలవాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, ఎంపీపీ శ్రీకళారెడ్డి ఓటర్లను కోరారు. శనివారం వారు మండలంలోని ఇబ్రాహింపట్నంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ గ్రామానికి బీటీ రోడ్డు వేసిన ఘనత ఎస్.ఆర్‌రెడ్డిదేనన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా ముడోసారి ఎస్.ఆర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే బీఆర్ఎస్ నాయకుడు, వైస్‌ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ కస్పే గోవర్ధన్, ఎంపీటీసీలు గోపాల్, సూజాత మరికల్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్దచింతకుంట, మాధ్వార్, వెంకటపూర్, రాకొండ, పుసాల్‌పాడ్, పల్లెగడ్డ, పస్పుల, గ్రామల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యాక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ గోపాల్, సూజాత, బీఆర్ఎస్ సినియార్ నాయకులు హన్మిరెడ్డి, ప్రకాశ్, హన్మం తు, మండల అద్యక్షులు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, రాజేశ్, రామస్వామి, ఎల్.రాములు,కొండారెడ్డి, రామన్గౌడ్, బసంత్, జగదీశ్, భాస్కరాచారీ, రాజేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడ మండలంలో..

ధన్వాడ, నవంబర్ 18 : ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డిని ముడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం గున్మక్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకు లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు నర్సింహారెడ్డి మట్లాడుతూగ్రామాల అభివృద్ధి కృషి చేససిన ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డికి ధన్వాడ మండలంలో అధిక మెజార్టీ అందిస్తామన్నారు. జనమంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. ఆలాగే. కిష్టాపూర్‌లో గండి బాలరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

### పేట పట్టణంలో..

నారాయణపేట టౌన్, నవంబర్ 18: పట్టణంలోని 7, 9, 12, 13, 23 తదితర వార్డుల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ. కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఎమ్మెల్యేగా ఎస్.రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్ తఖీచాంద్, మాజీ కౌన్సిలర్ బుల్లెట్‌రాజు, నాయ కులు కార్తీక్, వెంకట్రాములు, చంద్రశేఖర్, గట్టురఘు తదితరులు పాల్గొన్నారు.

### పేట మండలంలో..

నారాయణపేటరూరల్, నవంబర్ 18: పేట మండలంలోని లక్ష్మీపూర్, జిలాల్‌పూర్, అంత్వార్ గ్రామాల్లో పేట బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి దేవరి మల్లప్ప ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా విసృత ప్రచారం చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరించి బీఆర్ఎస్ అభ్యరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.అలాగే కురుమ సంఘాల నాయకులకు మద్దతూ కోరారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రాంమోహన్,అశోక్,రమేశ్, ఎంపీటీసీ బాలరాజు,చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దామరగిద్దలో..

దామరగిద్ద, నవంబర్ 18: మండల కేంద్రంతో పాటు బాపన్‌పల్లి, క్యాతన్‌పల్లి, ఉడ్మల్‌గిద్ద, మద్దెబీడు, ఎల్సాన్ పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గడిమున్‌కన్‌పల్లి సర్పంచ్ గవినోళ్ళ సుభాశ్, నాయకులు వన్నడి చంద్రకాంత్, గ్యాంగ్ హన్మంతు, సోషల్ మీడియా మండల నాయకులు అంజి పుట్టి, పట్టణ అధ్యక్షులు అశోక్‌గౌడ్, పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప తదితరులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..

కోయిలకొండ, నవంబర్ 18: బీఆర్ఎస్ పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీపీ అన్జుమన్ ఫాతీమా తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేపట్టి బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్,బీజేపీ పార్టీల మోసపూరిత వాగ్దానాలు ప్రజలు నమ్మరని సీఎం కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శమయ్యాయని అన్నారు. సీఎం కేసీఆర్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని తెలిపారు.ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి కృషితో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిదని కారుగుర్తుకు ఓటు వేసి ఎస్.ఆర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ శమీం,కోష్షన్ ఖాజ,నాజీమ్,చోటు తదితరులు పాల్గొన్నారు.



దామరగిద్ద మండలంలో ప్రచారం చేస్తున్న నాయకులు



మరికల్ మండలంలో..